* తాత్కాలిక రాష్ట్రపతులు :

1. వి.వి.గిరి
2. మహ్మద్ హిదయతుల్లా
[రెండుసార్లు తాత్కాలిక రాష్ట్రపతిగా చేసారు]
3. బి.డి. జెట్టి

* అత్యధిక రాష్ట్రపతుల్ని అందించిన రాష్ట్రం — తమిళనాడు
* అత్యధిక ప్రధానులను అందించిన రాష్ట్రం — ఉత్తరప్రదేశ్

## ఉపరాష్ట్రపతి :

» 63 వ అధికరణ ఉపరాష్ట్రపతి గురించి పేర్కొంటున్నది.

» ఉపరాష్ట్రపతి పదవిని ఏర్పాటుచేయాలని రాజ్యాంగ పరిషత్‌లో ప్రతిపాదించినది.
— H.V. కామత్

» ఉపరాష్ట్రపతి పదవిని మనదేశం అమెరికానుండి గ్రహించినది.

» 66వ అధికరణ ఉపరాష్ట్రపతిని 'ఎలక్టోరల్ కాలేజ్' నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిన ఎన్నుకుంటుందని పేర్కొంటున్నది.

vyoma.net

» రాజ్యసభ, లోకసభలకు చెందిన సభ్యులు 'ఎలక్టోరల్ కాలేజ్'లో ఉంటారు.

» రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నిక చట్టం — 1952 ను అనుసరించి ఉపరాష్ట్రపతి ఎన్నిక జరుగును.

» ఉపరాష్ట్రపతి ఎన్నిక విషయంలో సవరణలు చేసే అధికారం పార్లమెంటుకుంటుంది.

» కేంద్ర ఎన్నికల సంఘం ఈ ఎన్నికలు నిర్వహిస్తుంది.

» 1962 వరకు ఉపరాష్ట్రపతి ఎన్నికలను ఉభయసభల సంయుక్త సమావేశం ద్వారా బహిరంగ ఓటింగ్ విధానంలో జరిగేది.

» 1962 నుండి ఈ ఎన్నిక రహస్య ఓటింగ్ విధానం ద్వారా జరుగుచున్నది.

అర్హతలు :

1. భారత పౌరుడై ఉండాలి.
2. 35 సం.ల వయసు కలవారై ఉండాలి.
3. పార్లమెంటుకు ఎన్నికయ్యే అర్హతను కలిగివుండాలి.
4. కేంద్ర, రాష్ట్రాల్లో ఆదాయాన్నిచ్చే ఉద్యోగం చేసేవారై ఉండరాదు.

» 1997 లో ఎన్నికల చట్టంలో చేసిన సవరణలను అనుసరించి ఈ క్రింది అర్హతల్ని కలిగివుండాలి.

1. 15,000/- డిపాజిటను చెల్లించగలగాలి.

2. 20 మంది నియోజకులు (ఎలక్టోరల్ కాలేజ్ సభ్యులు) ప్రతిపాదించగా, మరో 20 మంది బలపరచాలి.

* పోలై చెల్లిన ఓట్లలో 1/6 వంతు ఓట్లను పొందినవారికి మాత్రమే తిరిగి డిపాజిట్ సొమ్ము చెల్లించబడుతుంది.

» రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించిన వివాదాలను 71 వ అధికరణను అనుసరించి S.C విచారణ చేస్తుంది.

» 1957 లో, 1974 లోనూ S.C 'ఎలక్టోరల్ కాలేజ్' లో ఏవైనా స్థానాలు ఖాళీగా ఉన్నప్పటికీ రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలు నిర్వహించవచ్చని తీర్పుచ్చింది.

» ఉపరాష్ట్రపతి పదవీకాలం 5 సం.లు. కానీ 68 వ అధికరణ ద్వారా తిరిగి ఉపరాష్ట్రపతి ఎన్నిక జరిగేంతవరకు వారు పదవిలో కొనసాగవచ్చును.

* ఉపరాష్ట్రపతి పదవి ఏ కారణం చేత ఖాళీ అయినప్పటికీ ఎంత కాలంలోగా ఎన్నిక జరపాలనేది రాజ్యాంగంలో పేర్కొనలేదు.

» 69 వ అధికరణ - ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేస్తారు.

* ఉపరాష్ట్రపతి రాజీనామాను రాష్ట్రపతికి సమర్పిస్తారు.

* 1969 లో రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవీబాధ్యతల నిర్వహణా చట్టంలో చేయబడిన సవరణల ద్వారా ఒకవేళ రాష్ట్రపతి పదవి ఖాళీగా ఉన్నట్లయితే S.C ప్రధాన న్యాయమూర్తికి ఆ రాజీనామాను అందించాలి. [రాజీనామా పత్రం రాష్ట్రపతినుద్దేశించి మాత్రమే రాయాలి]

vyoma.net

జీతభత్యాలు :

» ఉపరాష్ట్రపతి జీతభత్యాలగురించి రాజ్యాంగంలో ప్రస్తావించలేదు.

» 97 వ అధికరణ - ఉపరాష్ట్రపతి రాజ్యసభ ఛైర్మన్‌గా మాత్రమే వేతనాన్ని పొందుతారు.

» వీరి జీతభత్యాలను పార్లమెంటు నిర్ణయిస్తుంది.

» జీతభత్యాలు IT పరిధిలోకి రావు. వీటిపై పార్లమెంటులో ఓటింగ్‌కు అవకాశం లేదు.

» ప్రస్తుతం ఉపరాష్ట్రపతి వేతనం :- 1,25,000 రూ.లు.

## తొలగించుట: [67వ అధికరణ]

» అసమర్థత, దుష్ప్రవర్తన కారణాలపై ఉపరాష్ట్రపతిని తొలగించవచ్చును.

» ఉభయ సభలు సాధారణ మెజారిటీతో తొలగించవచ్చును.

» ఉపరాష్ట్రపతిని తొలగించే తీర్మానం మొదట రాజ్యసభలోనే ప్రవేశపెట్టాలి.

» కనీసం 50 మంది సభ్యుల సంతకాలతో కూడిన తీర్మాన నోటీసును 14 రోజులముందు సభాధిపతికి అందించాలి.

» తొలగింపు తీర్మాన నోటీసుపై చర్చ జరుగుతున్నపుడు ఉపరాష్ట్రపతి సభకు అధ్యక్షత వహించరాదు కానీ సభకు హాజరుకావచ్చును.

» అవిశ్వాస తీర్మానంపై ఓటు వేసే అధికారం ఉపరాష్ట్రపతికి ఉండదు.

» రాజ్యసభలో బలాబలాలు సమానమైనప్పటికీ ఉపరాష్ట్రపతి ఓటు వేయరాదు.

## అధికారాలు, విధులు:

* 64వ అధికరణ – ఉపరాష్ట్రపతి రాజ్యసభకు ఛైర్మన్ (అధ్యక్షుడు)గా వ్యవహరిస్తారు.
[ఈ పద్ధతిని అమెరికా నుండి గ్రహించారు]

* 65వ అధికరణ – రాష్ట్రపతి పదవి ఏ కారణం చేత ఖాళీ అయినా ఉపరాష్ట్రపతి తాత్కాలిక రాష్ట్రపతిగా వ్యవహరిస్తారు.
  » ఉపరాష్ట్రపతి తాత్కాలిక రాష్ట్రపతి పదవీ బాధ్యతలు నిర్వహించేటపుడు రాజ్యసభ సమావేశాలకు అధ్యక్షత వహించరాదు.
  » తాత్కాలిక రాష్ట్రపతిగా వ్యవహరించినపుడు రాష్ట్రపతి పొందే జీతభత్యాలనే ఉపరాష్ట్రపతి కూడా పొందుతారు.

vyoma.net

* S.C ప్రధాన న్యాయమూర్తి సమక్షంలో తాత్కాలిక రాష్ట్రపతి ప్రమాణస్వీకారం చేస్తారు.

* ఉపరాష్ట్రపతి మన దేశంలోని కేంద్రీయ విశ్వవిద్యాలయాలకు తాను ఛాన్సలర్‌గా వ్యవహరిస్తూ, వైస్-ఛాన్సలర్లను నియమిస్తారు.

* ~~భారతరత్న, 'పద్మ' అవార్డులు వంటి అత్యున్నత అవార్డుల కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు~~

» 70వ అధికరణ – ఉపరాష్ట్రపతి ఇతర కారణాల చేత కూడా రాష్ట్రపతి పదవీ బాధ్యతలు నిర్వహించవచ్చును.
[ఉదా: 1962లో బాబూ రాజేంద్రప్రసాద్ తీవ్ర అనారోగ్యంతో జర్మనీ ఆసుపత్రిలో వుండగా సర్వేపల్లి వారు రాష్ట్రపతిగా వ్యవహరించారు]

## ఉపరాష్ట్రపతులు:

1. డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ [1952-62]
2. జాకీర హుస్సేన్ [1962-67]
3. వి.వి. గిరి [1967-69]
4. జి.యస్. పతక్ [1969-74]
5. బి.డి. జెట్టీ [1974-79]
6. మహ్మద్ హిదయతుల్లా [1979-84]
7. ఆర్. వెంకట్రామన్ [1984-87]
8. శంకర్ దయాళ్ శర్మ [1987-92]
9. కె. ఆర్. నారాయణన్ [1992-97]
10. కె. కృష్ణకాంత్ [1997-2002]
11. భైరాన్ సింగ్ షెకావత్ [2002-07]
12. హమీద్ అన్సారి [2007-ప్రస్తుతం]

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

vyoma.net

* ఎక్కువకాలం, రెండుసార్లు ఉపరాష్ట్రపతిగా పనిచేసినవారు - డా. సర్వేపల్లి రాధాకృష్ణన్
* అతితక్కువ కాలం ఉపరాష్ట్రపతిగా పనిచేసినవారు - వి.వి. గిరి
* తొలి దళిత ఉపరాష్ట్రపతి - కె. ఆర్. నారాయణన్
* పదవిలో ఉండగా మరణించిన వ్యక్తి - కె. కృష్ణకాంత్
* పదవిలో ఉండి రాష్ట్రపతిగా పోటీచేసి ఓడిపోయిన వ్యక్తి - భైరాన్ సింగ్ షెకావత్
* ప్రస్తుత ఉపరాష్ట్రపతి పదవీరీత్యా 13వ, వ్యక్తిరీత్యా 12వ వ్యక్తి.
* హమీద్ అన్సారీ, డా. నజ్మా హెప్తుల్లా పై గెలుపొందారు.

---

* గత ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మూడోఫ్రంట్ (UNPA) అభ్యర్థిగా రషీద్ మసూద్ పోటీచేశారు.
* భారత ఉపరాష్ట్రపతి పదవిని వేల్స్ యువరాజుతో పోల్చినది - డా. బి.ఆర్. అంబేద్కర్
* "ఉపరాష్ట్రపతి తన మేధోసంపత్తి మరియు వ్యక్తిగతమైన నైతిక విలువలతో, హుందాతనంతో వ్యవహరించుట వలన రాష్ట్రపతి, ప్రధాన మంత్రులు అనేక విషయాల్లో ఉపరాష్ట్రపతిని సంప్రదించేట్లుగా చేయుచున్నారు." - నార్మన్ డి. పామర్